

# నవభూమి

## పాలమూరు

అనుబంధం

17 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


### కుక్కల దాడిలో ఒక జింక మృతి.. మరో

# జింకకు గాయాలు



**బిజినేపల్లి, నవభూమి :** కుక్కల దాడిలో ఒక జింక మృతి చెందింది. మరో జింకకు గాయాలైన ఘటన మండలంలోని కిమ్యా తాండాలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగారం ఫారెస్ట్ పరిధిలో ఉన్న అడవిలో నుంచి ఈ నెల 12వ తేదీన ఒక జింక తండాలోకి రావడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో జింకపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఆ జింక మృత దేహాన్ని ఖననం చేయకుండా తండా పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోనే ఉంచారు. ఈ జింక మృతదేహాన్ని సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో కళేబరంగా మారింది. దీనికి తోడు బుధవారం కూడా మరో జింక తండాలోకి వచ్చి ఇండ్ల మధ్యలో తిరుగుతుండగా కుక్కలు జింకపై దాడి చేసి గాయ పరచడం జరిగిందని తెలిపారు.గమనించిన స్థానికులు నిరంజన్, దశరథ్, రాజేందర్ రెడ్డి తదితరులు కుక్కల బారి నుండి జింకను తప్పించడం జరిగింది అన్నారు. దీంతో కోలుకున్న జింక అడవిలోకి పరిగెత్తిందన్నారు. అటవీ శాఖకు సంబంధించిన డ్రైవర్ నవీన్, వాచర్ అంజి ఘటన స్థలానికి వచ్చేలోపే జింక అడవిలోకి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులు పర్యవేక్షణ లోపంతోని ఇలా జరుగుతున్నాయని స్థానిక తండావాసులు వాపోతున్నారు. అధికారులు తమ విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉండడంవల్లే వన్యప్రాణులు అడవిలో నుంచి బయటికి వచ్చి మృత్యువాత పడుతున్నాయని అంటున్నారు. ఏదో మొక్కుబడిగా తమ విధులు నిర్వహించడం వల్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు.గత నెలలో వట్టెం గ్రామ శివారులో కూడా జింక అడవిలోంచి గ్రామంలో కి రావడం జరిగింది. అప్పుడు కూడా కిందిస్థాయి సిబ్బంది అయినటువంటి అటవీశాఖ కార్ డ్రైవర్, వాచర్లు మాత్రమే ఈ జింకను తీసుకువెళ్లడానికి రావడం జరిగింది.

ఇప్పుడు కూడా తాండ వద్దా జింక కుక్కల దాడిలో గాయపడ్డ అదే కార్ డ్రైవర్, వాచర్లు రావడం జరిగింది. ఫారెస్ట్ సెక్షన్ అధికారి మాత్రం ఇలాంటి ఘటనలు జరుగుతున్న క్షేత్రస్థాయిలకి రాకపోవడం ఏంటని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఇంతకు ఉన్నత స్థాయి అధికారులు ఉన్నట్లా లేనట్లా అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

### బ్యాంకులకు తీసుకున్న రుణాలను

# సకాలంలో చెల్లించాలి




**భూత్పూర్, నవభూమి :** బ్యాంకులలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సిర్డ్ సంస్థ జిల్లా కార్యదర్శి కురుమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో మహిళా సంఘాలతో ఆర్బీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్డ్ సంస్థ ప్రజలను చైతన్య పరచడానికి పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఈ సంస్థ ప్రజలలో సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను కళాజాత రూపంలో ఆటపాటలతో అందరికీ అర్థమయ్యే శైలిలో వివరిస్తుందని ఆయన గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న ప్రజలలో పూర్తిస్థాయిలో అవగాహన లేదని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామాలలో బాల్యవివాహాలు, అక్షరాస్యతపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్ డిపాజిట్లు ఉన్నటువంటి ఖాతాదారులు తమ నామినీ పేరును విధిగా సూచించాలని తెలిపారు. అంతేకాకుండా మహిళలు సెల్ ఫోన్ లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రుణాలను ఇస్తామని చెప్పడంతో వారికి ఓటిపి చెప్పడం వలన పెద్ద మొత్తంలో మోసాలు జరుగుతున్నాయని, అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ శశికళ, కళాజాత బృందం నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఊరూరా గులాబీ జెండా

# ఆవిష్కరణలు చేయాలి




# మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం





2

## దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



**బిజినపల్లి,నవభూమి :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినాపల్లి మండలం లట్టుపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు.సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అదేవిధంగా గురుకుల పాఠశాలకు తమ ఫౌండేషన్ ద్వారా 10 గ్రీన్ బోర్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, తిరుపతయ్య, వెంకటస్వామి, గోవిందు, చంద్ర గౌడ్, రాజు, రాము, వెంకటేష్ గౌడ్, శంకర్, రామ్ చందర్ నాయక్, పాషా, ముక్తార్, సత్యం, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**అమరచింత, నవభూమి :** రైల్వే ప్రమాదంలో మంగళవారం మృతి చెందిన భరత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భరత్ కుమార్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తల్లిదండ్రులు సురేందర్ రెడ్డి, శారదమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కుమారుడిని కోల్పోయిన శారదమ్మ సురేందర్ రెడ్డి దంపతులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండదండగా ఉంటుందని చిట్టెం రామ్మోహన్ రెడ్డి ధైర్యం ఇచ్చారు. ఆయనతోపాటు అమరచింత మున్సిపల్ మాజీ చైర్మన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నరసింహ గౌడ్, పలువురు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ నవభూమి :** అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం కొండేరు స్టేజి దగ్గర వడ్లు కొనుగోలు కేంద్రాన్ని గురువారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరూరా గులాబీ జెండా

# ఆవిష్కరణలు చేయాలి

**భూత్పూర్, నవభూమి :** ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్ గౌడ్ కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా ఉన్నది.. కావున సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా రావాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నందువలన ఈ సభకు రావాలని చాలామంది వృద్ధులు, వికలాంగులు ఉత్సాహం చూపిస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు కాకుండా యువకులు పెద్ద





సంఖ్యలో తరలి రావాలని కోరారు.27వ తేదీన మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు జండా ఆవిష్కరణలు చేసి భూత్పూర్ మండల కేంద్రానికి రావాలని కోరారు. అనంతరం సభకు సంబంధించి పోస్టర్‌ను ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణ గౌడ్, మనమోని సత్యనారాయణ, వెంకటయ్య, ఫసియోద్దీన్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, బాలకోటి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### వరండాలో చదువులు..

# తలకెక్కని గురువుల పాఠాలు

**ఊట్కూర్, నవభూమి :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని అమీన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో వరండాలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. స్థానిక పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యా బోధన చేపట్టేందుకు ఐదుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యాభ్యాసనకు మాత్రం తరగతి గదులు సరిపడక ఒక్కో గదిలో రెండు క్లాసులను నిర్వహిస్తున్నారు. పాఠశాలలో మొత్తం నాలుగు తరగతి గదులను నిర్మించగా ఓ గదిలో బీరువా, అల్మారాలను అడ్డంగా ఉంచి హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయుల విడిది కోసం వినియోగిస్తూ మిగిలిన సగభాగాన్ని 2వ తరగతి విద్యార్థులకు కేటాయించారు. పక్కనే ఉన్న మరో గదిలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది.ఈ క్రమంలో పై అంతస్తులో నిర్మించిన మరో రెండు గదుల్లో ఓ గదిలో 4, 5వ తరగతులు, మరో గదిలో 6, 7 తరగతులు కొనసాగుతున్నాయి. కాగా 1, 3వ తరగతి విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం గదులు లేకపోవడంతో పై అంతస్తులో ఉన్న వరండాలో విద్యార్థులను పక్కపక్కనే కూర్చోబెట్టి ఉపాధ్యాయులు విద్యాభ్యాసం చేయిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు తరగతి గదులు సరిపోక, కూర్చునేందుకు సరిపడా స్థలం లేక సతమతమవుతున్నారు. మరోపక్క ఉపాధ్యాయులకు సైతం వరండాలో పాఠాలు బోధించేందుకు కష్టతరమవుతోంది. ఒక్కో గదిలో రెండు తరగతులను నిర్వహిస్తుండడంతో విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను కోల్పోతున్నారని తల్లిదండ్రులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే



విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్టర్ పాల్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో విద్యార్థులకు తరగతి గదుల సమస్య ఏర్పడిందన్నారు. వరండాతో పాటు ఒక్కో గదిలో రెండు తరగతుల నిర్వహణ ఉపాధ్యాయులకు కష్టంగా ఉందని, విద్యార్థులను ఒకే చోట కూర్చోబెట్టడంతో బోధనలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. గదుల సమస్యను జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకుపోయామని, అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తే విద్యార్థులకు సమస్య తీరుతుందని తెలిపారు.

# మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం

**మక్తల్, నవభూమి :** బీఆర్ఎస్ పార్టీలో ఎల్లప్పుడూ చురుగ్గా ఉంటూ కృష్ణ మండలంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసి మాజీ వైస్ ఎంపీపీ డాక్టర్ ఈశ్వర్ గౌడ మాలిక్ పటేల్ మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గం లోని కృష్ణ మండలం మాజీ వైస్ ఎంపీపీ డాక్టర్ ఈశ్వర్ గౌడ మాలిక్ పటేల్ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న రామ్మోహన్ రెడ్డి బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని గదక్ జిల్లా రానా పట్టణంలో వారి నివాస గృహంలో డాక్టర్ ఈశ్వర్ గౌడ మాలిక్ పటేల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పాల్గొన్న నాయకుని కోల్పోవడం ఎంతో



బాధను కలిగించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట భారత రాష్ట్ర సమితి నాయకులు శివరాజ్, తదితరులు ఉన్నారు.